https://vijayamdaily.com
# విజయం
అక్షర సమరానికి నాంది..
పేజీలు : 6
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం
గురువారం/ఫిబ్రవరి/9/2023
https://vijayamdaily.com

# దిగి గద్దె దిగాల్సిందే!




- మా ఉమ్మడి అభ్యర్థి కొండపల్లి సరితానే.
- సానుకూలంగా 16 మంది అసంతృప్తి కౌన్సిలర్లు.
- దమ్మలపాటి రాజీనామా చేస్తే క్యాంపు నుంచి బయటికి వస్తాం.
- ఎమ్మెల్యే హరిప్రియకు మీ వ్యతిరేకం కాదు
- కేవలం మునిసిపల్ చైర్మన్ మా టార్గెట్.
- పార్టీకి మేము కట్టుబడి ఉన్నాం స్పష్టం చేసిన కౌన్సిలర్లు
- ఫలించని మంత్రి, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే ప్రయోగాలు



2లో..

*ఇల్లెందు మున్సిపల్ పోరు రసవత్తరంగా మారింది.. చైర్మన్ కు, కౌన్సిలర్లకు మధ్య నెలల తరబడి రగులుతున్న వర్గపోరు ఇప్పుడు బుసలకొడుతుంది.. మొన్నటి వరకు ఇల్లెందుకే పరిమితమైన వారి పంచాయతీ, ఇప్పుడు బహిర్గతమైంది.. కలెక్టరేట్ కు చేరింది.. అది కాస్త చినికి చినికి గాలివానగా మారింది.. రాష్ట్ర వ్యాప్తమైంది...సర్కార్ వర్సెస్ ఇల్లెందు మున్సిపాలిటీగా మారింది.. ఏడాది పాటు చైర్మన్ పై అవిశ్వాసానికి ప్రయత్నిస్తున్న కౌన్సిలర్లు సమయం చూసి మరోసారి అవిశ్వాసం ప్రక్రీయ తెరపైకి తీసుకొచ్చారు. కలెక్టరేట్ ను ముట్టడించి, అనుకున్నది సాధించారు.. అయితే మున్సిపల్ చైర్మన్ పై అవిశ్వాసం పెడితే చైర్మన్ ఎవరు..? విజయం ప్రతినిధి అందించే ప్రత్యేక కథనం ఇది.*

(తమ్మిశెట్టి, ఇల్లెందు-విజయంన్యూస్)

# ఇల్లెందు కాంగ్రెస్‌లో యువతేజం?

- పాదయాత్రకి హాజరైన పెండికట్ల యాకయ్య
- రేవంత్,సీతక్క అండదండల పుష్కలం
- టచ్‌లో ఉండు అంటూ అభయ విచ్చిన నేతలు
- నూతన ఉత్సాహంతో దూసుకుపోతున్న పెండెకట్ల





## నేడు ఇల్లందుకు రేవంత్ రెడ్డి పాదయాత్ర

-9న లచ్చాతండాలో రాత్రి నైట్ హాల్ట్
-10న ఇల్లందు నియోజకవర్గంలో పర్యటన
-భారీగా హాజరు కానున్న కాంగ్రెస్ కార్యకర్తలు



3లో

## ప్రపంచంలోనే అతిపెద్ద కంటి
# స్క్రీనింగ్ శిబిరాలు

### రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్



(ఖమ్మంప్రతినిధివిజయంన్యూస్) ప్రపంచంలోనే అతిపెద్ద కంటి స్క్రీనింగ్ శిబిరాలు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో నిర్వపిస్తున్నదని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. బుధవారం మంత్రి 18వ డివిజన్ శ్రీరాం నగర్ లోని చక్రి పాఠశాలలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో కంటి వెలుగు కార్యక్రమం విజయ వంతంగా జరుగుతున్నట్లు తెలిపారు. నగరంలో ఒకేసారి 7 కేంద్రాల్లో శిబిరాలను చేపట్టి, ఒక్కో కేంద్రంలో 14 రోజుల పాటు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బస్తీ దవాఖానాలు, ఇతర ప్రాంతాల్లో కంటి వెలుగు శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు

మిగతా 2లో..

# డివి గద్దె దిగాల్సిందే!

ప్రస్తుత మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు గద్దె దిగాల్సిందేనని మూకుమ్మడిగా కౌన్సిలర్ స్పష్టం చేస్తున్నారు. ఆయన చైర్మన్గా కొనసాగే అవకాశం లేదని గత మూడేళ్లలో ఆయన పరిపాలన విఫలమైందని స్పష్టం చేస్తున్నారు. టిఆర్ఎస్ పార్టీకి మేము అనుకూలమేనని కేవలం డివికే వ్యతిరేకమని ప్రకటిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇల్లెందు మున్సిపాలిటీ లో ఏం జరుగుతోంది.. పూర్తి వివరాల్లోకి వెళ్తే.

ఇల్లెందు మున్సిపాలిటీ గతంలో జరిగిన ఎన్నికల్లో మొత్తం 24 వార్డులు ఉండగా, అందులో 19 మంది బిఆర్ఎస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లు గెలిచారు. అనంతరం దమ్మలపాటి వెంకటేశ్వరరావును చైర్మన్ గా ఎన్నుకున్న అనంతరం గత మూడు సంవత్సరాలుగా ఆయన చక్రం తిప్పాడు. మంత్రి పువ్వాడ, ఎమ్మెల్సీ తాత మధు,ఎమ్మెల్యే హరిప్రియ హరి సింగ్ నాయకుల కనుసన్నల్లో పరిపాలన జరిగింది. కింది స్థాయి కౌన్సిలర్లను ఏమాత్రం పట్టించుకోలేదనే ఆరోపణలు ఉన్నాయి. అప్పటినుంచి వారి నడుమ పోరు మొదలైంది. పలుమార్లు ఇల్లెందు మున్సిపాలిటీ పరిస్థితి, చైర్మన్ పనితీరుపై ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, మంత్రి దృష్టికి కౌన్సిలర్ తీసుకెళ్లారు. అయినప్పటికి వారు పట్టించుకోకపోవడంతో విఫలమైయ్యారు. ఈ నేపథ్యంలో బలమైన నిర్ణయం తీసుకున్న ఎక్కువ మంది కౌన్సిలర్లు అవిశ్వాసంకు మొగ్గు చూపించారు. ముందుగా మున్సిపల్ కార్యాలయం అధికారులకు అవిశ్వాస పత్రాన్ని అందించేందుకు ప్రయత్నించిన కౌన్సిలర్లు, ఆ ప్రయత్నం విఫలం కావడంతో కొత్తగూడెంలోని కలెక్టర్ కు అవిశ్వాస వినతి పత్రం ఇచ్చి మున్సిపల్ చైర్మన్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అంతేకాకుండా అసంతృప్తి కౌన్సిలర్ అంతా క్యాంపుకు తరలిపోయారు. డివి గద్దె దిగాల్సిందేనని కౌన్సిల్ స్పష్టం చేస్తున్నారు. అప్పటివరకు ఇల్లందులో అడుగు పెట్టమని పునరుద్ఘాటిస్తున్నారు.

– కొండపల్లి సరితను సమర్థిస్తున్న కౌన్సిలర్లు?

ఆది నుంచి చైర్ పర్సన్ రేస్ లో ఉన్న కొండపల్లి సరితను మెజార్టీ కౌన్సిలర్లు సమర్థిస్తున్నారు. గత కొంతకాలంగా ఆమెనే చైర్ పర్సన్ గా చేయాలని డిమాండ్ చేస్తున్నారు. అయినప్పటికీ పార్టీ హైకమాండ్ స్థానిక మంత్రి, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు డివికి అనుకూలంగా సహకరించారు. ప్రస్తుతం పరిస్థితి మారిపోయింది కౌన్సిలర్ లు అంతా ఏకమయ్యారు. దీవిని గద్దె దింపాల్సిన డిమాండ్ చేస్తున్నారు. లేని పక్షంలో దేనికైనా సిద్ధమేనని ప్రకటిస్తున్నారు.

– మేము ఎమ్మెల్యేకి వ్యతిరేకం కాదు?

మేము ఎమ్మెల్యేకి బిఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకం కాదని కౌన్సిలర్లు చెబుతున్నారు. కేవలం మున్సిపల్ చైర్మన్ మా టార్గెట్ అని స్పష్టం చేస్తున్నారు. రాబోయే రోజుల్లో మా అవసరాలు పార్టీకి ఎమ్మెల్యేకి అవసరం ఉంటే సద్వినియోగం చేసుకోవాలని సూచిస్తున్నారు. లేనిపక్షంలో సస్పెండ్ చేసిన తమ నిర్ణయాన్ని వెనక్కి తీసుకునేది లేదని స్పష్టం చేస్తున్నారు. కౌసర్లంతా మెజారిటీగా నిర్ణయం తీసుకున్నామని మంత్రి ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే నివారించడానికి తగ్గేది లేదన్నారు. కలిసి మాట్లాడదామని సమస్య పరిష్కరిద్దామని ఎమ్మెల్యే పలుమార్లు మాట్లాడిన ఇదే స్పష్టం చేశామని చెబుతున్నారు.

– పట్టు కోల్పోతున్న బిఆర్ఎస్ పార్టీ?

పట్టు కోల్పోతున్న టిఆర్ఎస్ పార్టీ నానాటికి ఉనికి కోల్పోతున్నది రాజకీయ విశ్లేషకులు అంచనా.ప్రస్తుత జరిగిన పరిణామాలతో మరింత దిగజారిపోయింది.అధికార పార్టీ ఉండి కౌన్సిలర్లు సముదాయించడంలో విఫలమైందనే చెప్పాలి.ఓ పక్క ప్రత్యర్థి వర్గం బలోపేతం అవుతున్న తరుణంలో ఇలాంటి సంఘటన జరగడం పార్టీకి గొడ్డెల పెట్టు.

– మమ్మల్ని టార్గెట్ చేస్తే ఊహించని చేస్తేపరిణామాలు?

మమ్మల్ని టార్గెట్ చేసి డిపార్ట్మెంట్ లతో ఒత్తిడి చేపిస్తే ఊహించిన పరిణామాలు జరుగుతాయని పలువురు కౌన్సిలర్లు హెచ్చరించారు .ఈ మేరకు విజయం ప్రతినిధితో మాట్లాడారు. మేము బి ఆర్ఎస్ నాయకులు మేనని పార్టీ కట్టుబడి ఉన్నామని స్పష్టం చేస్తున్నారు.మాకు వ్యక్తిని మార్చమని చెప్పాం.అంతేకానీ పార్టీకి ఎప్పుడు వ్యతిరేకం కాదు.పార్టీలో సింబల్ మీద గెలిచిన వాళ్ళం ఒక వ్యక్తి కోసం ఇంత మందిని పోగొట్టుకుంటే అవసరమైతే దేనికైనా సిద్ధమేనని పలువురు కౌన్సిలర్ లు స్పష్టం చేశారు.

– డివి అసలు మాకొద్దు: జెకె శీను కౌన్సిలర్



మున్సిపల్ చైర్మన్ గా దమ్మలపాటి వెంకటేశ్వరరావు మాకు అవసరం లేదని స్పష్టం చేశారు. ఈ మేరకు విజయం ప్రతినిధితో జెకె శ్రీను మాట్లాడారు. చైర్మన్గా టీవీ వద్దని పదేపదే కొన్ని నెలల నుండి ఎమ్మెల్యే చెప్పుకుంటా వచ్చామన్నారు. అయినప్పటికీ మంత్రి అండదండలు, ఎమ్మెల్సీ తాత మధు,ఎమ్మెల్యే తనకున్నారంటూ ఏకపక్ష నేరాలు తీసుకుంటూ వస్తున్నారన్నారు.ఇక ఆయనకు ఎంత మాత్రం చైర్మన్గా కొనసాగే అర్హత లేదని స్పష్టం చేశారు.ఎన్ని ఒత్తులు ఎన్ని ఒడిదుడుకులు ఎదుర్కొన్న ఆయన గద్దె దిగాల్సిందని పేర్కొన్నారు.లేని పక్షంలో దేనికైనా ఎనకాడబోమని ప్రకటించారు.బిఆర్ఎస్ పార్టీకి కట్టుబడి ఉన్నామని పార్టీ పెద్దలు ఆలోచించాల్సిన అవసరం ఆసన్నమైందన్నారు.ఎనకాడబోమని ప్రకటించారు.బిఆర్ఎస్ పార్టీకి కట్టుబడి ఉన్నామని పార్టీ పెద్దలు ఆలోచించాల్సిన అవసరం ఆసన్నమైందన్నారు.



# ప్రపంచంలోనే అతిపెద్ద కంటి స్క్రీనింగ్ శిబిరాల నిర్వహణ



(మొదటిపేజీ తరువాయి)

శిబిరాలకు పెద్ద ఎత్తున ప్రజలు వస్తున్నారని ఆయన తెలిపారు. 100 పనిదినాల్లో, దాదాపు 5 నెలల పాటు కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆయన అన్నారు. లక్షలాది మందికి కంటి సంబంధ వ్యాధులకు చికిత్స, అవసరమైన వారికి కళ్ళద్దాలు ఉచితంగా అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇతర రాష్ట్రాలు మన కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆదర్శంగా తీసుకొని, వారి రాష్ట్రాల్లో అమలుకు చూస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. బి. మాలతి, స్థానిక కార్పొరేటర్ మందడపు లక్ష్మి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధికి ప్రాజెక్టు వర్క్ దోహదపడతాయి



విజయం న్యూస్ సత్తుపల్లి : విద్యార్థుల విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు ఇచ్చే ప్రాజెక్టు పనులు దోహదపడతాయని 18 వ వార్డు కౌన్సిలర్ షేక్ .మౌలాలి పేర్కొన్నారు. బుధవారం పాత సెంటర్ ప్రాథమిక పాఠశాల( ఓల్డ్ యుపిఎస్) ప్రాంగణంలో పాఠశాల ఉపాధ్యాయులు వివిధ పాఠ్యాంశాలకు సంబంధించి ప్రాజెక్టు పనులను ఇంటి వద్ద నుండి తయారుచేసుకుని ,తీసుకొని వచ్చిన విద్యార్థులలో విజేతలకు మౌలాలి బహుమతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయ బృందం పనితీరు పట్ల తల్లిదండ్రులు సంతృప్తితో ఉన్నారని, కానీ త్వరలో ఉపాధ్యాయుల బదిలీలు జరుగుతున్న సందర్భంగా, బాగా పనిచేస్తున్న ఉపాధ్యాయులు దూరమవుతారని బాధపడుతున్నారని తెలిపారు. మంచి విద్యా ప్రమాణాల సాధనకై పనిచేసే ఉపాధ్యాయులకు సమాజ మద్దతు, విద్యార్థుల తల్లిదండ్రుల సహకారం ఎల్లవేళలా ఉంటుందని పేర్కొన్నారు. ప్రాజెక్టు పనుల విద్యార్థివిజేతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిత్తలూరు ప్రసాద్, ఉపాధ్యాయులు నాగమణి, జయశ్రీ, లాల్ అహ్మద్, పవన్, నరసింహారావు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఇల్లెందు కాంగ్రెస్‌లో యువతేజం?

(తమ్మిశెట్టి, ఇల్లెందు–విజయంన్యూస్)

వృద్ధాప్య కాంగ్రెస్ లో యువ కిరీటం దూసుకెళ్తున్నాడు.ఇల్లెందు నియోజవర్గ కేంద్రంగా ఆదివాసి యువ సంచలనం యాక్టివ్ గా కాంగ్రెస్ లో పాల్గొంటున్నాడు. నియోజవర్గవ్యాప్తంగా కాంగ్రెస్ అనుబంధ కుటుంబాలను కలుస్తూ సమస్యలను అడిగి తెలుసుకుంటున్నాడు. ఈ నేపథ్యంపై విజయం ప్రతినిధి ప్రత్యేక కథనం.

ఇల్లెందు నియోజకవర్గం పోరాటాలకు పురిటిగడ్డ ఒకప్పుడు విప్లవ వామపక్ష పార్టీలు 60 సంవత్సరాలు శాసించాయి.ఇప్పుడు నూతన శకం మొదలైంది.నియోజవర్గ పునరవిజన్లో భాగంగా ఇల్లెందు భౌగోళిక స్వరూపం మారిపోయింది విప్లవ వామపక్ష పార్టీలకు చెక్కుబెట్టాల్సిన స్థితి ఏర్పడింది.తెలంగాణ రాష్ట్ర పునర్విభజన జరగడం తెలంగాణ ఏర్పడడంతో ఇల్లెందు స్థితిగతులు మారిపోయావు. విషయం ఏమిటంటే 2014 నుండి కాంగ్రెస్ బిఆర్ఎస్ తెలుగుదేశం పార్టీలు శాసించాయి. 2014లో కాంగ్రెస్ నుండి కోరం కనకయ్య విజయం సాధించారు.టిడిపి రెండో స్థానం, బి ఆర్ ఎస్ మూడో స్థానానికి పరిమితమయ్యాయి. ప్రస్తుతం కాంగ్రెస్ ఓటు బ్యాంకు చెక్కుచెదరలేదు.ఎట్లా లేదన్న 30000 వేల వరకు ఓట్ బ్యాంకు ఉంటుందని విశ్లేషకులు అంచనావేస్తున్నారు. ఈ నే పద్యంపై తెరమీదకు పెండకండ్ల వ్యాకయ రావడం పట్ల ఆసక్తిగా మారింది.

– సీతక్కతో సన్నిహితం?

ఆదివాసి బిడ్డ సీతక్క ప్రస్తుతం ములుగు ఎమ్మెల్యే. గత కొన్ని సంవత్సరాలుగా పెండేకట్ల యాకయ్య ఆమె అనుచరుడుగా ముద్ర సంపాదించుకున్నాడు.రాహుల్ చౌదరి రేవంత్ పాదయాత్ర లో పలుమార్లు సీతక్క యాకయ్యను రాహుల్ రేవంత్ రెడ్డి పరిచయం చేసిన సందర్భాలు చాలా ఉన్నాయి. గత కొంతకాలంగా కాంగ్రెస్ లో యాకయ్య క్రేసిలక పాత్ర పోషిస్తున్నారు.నియోజవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ కుటుంబాలకు అండదండలుగా నిలుస్తున్నారు.కాంగ్రెస్ ఓట్ బ్యాంక్ కుటుంబాలను ఎప్పటికప్పుడు కలుస్తూ సమావేశం అవుతున్నాడు.ఇల్లెందు నియోజకవర్గ వ్యాప్తంగా కలయ తిరుగుతూ పర్యటిస్తున్నాడు.

– టచ్ లో ఉండు రేవంత్?

రేవంత్ రెడ్డి పాదయాత్ర మేడారంలో ప్రారంభం కాగానే ఇల్లెందు నుండి పెండికట్ల యాకయ్య హాజరయ్యారు. ములుగు ఎమ్మెల్యే సీతక్క పలుమార్లు రేవంత్ రెడ్డికి ఏకైన పరిచయం చేశారు.గతంలో రాహుల్ గాంధీకి ఏకైను పరిచయం చేసిన సందర్భాలు లేకపోలేదు.ఈ రేపద్యంలో యాకయ్యను రేవంత్ రెడ్డి టచ్ లో ఉండమని చెప్పినట్లు సమాచారం.పార్టీలో యాక్టివ్గా పాల్గొనాలని సూచించినట్లు తెలుస్తుంది.

– యువతలో మంచి క్రేజ్?

పెండికట్ల యాకయ్యకు యువత లో మంచి క్రేజ్ ఉంది.ఎక్కడికి వెళ్ళినా యువత ప్రమాదం పడుతున్నారు.దూసుకుపోయే తత్వం ఆకర్షించే గుణం ఉండడంతో ఆయన పట్ల క్రేజీ పెరిగింది.ఇటీవల కాలంలో నియోజవర్గ్యాప్తంగా చాలా పర్యటన చేసిన సందర్భాలు ఉన్నాయి.యువత చూసిన మేరకు రాజకీయాల్లో రావడానికి మొగ్గు చూపుతున్నాడు.ఇది ఏమైనప్పటికీ రానున్న ఎన్నికల్లో యాకయ్య సంచలనం సృష్టిస్తాడని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.ఇదే జరిగితే కాంగ్రెస్ వనములో ఆదివాసి యువతేజం సంచలన సృష్టించే అవకాశం లేకపోలేదు.



# నేడు ఇల్లందుకు రేవంత్ రెడ్డి పాదయాత్ర

**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)**

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, మల్కాజగిరి ఎంపీ రేవంత్ రెడ్డి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నారు. ఆయన చేపట్టిన 'హత్ సే హత్ జోడో అభియాన్' పాదయాత్ర కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఇల్లెందు నియోజకవర్గంలో పర్యటించనున్నారు. రెండు రోజుల పాటు ఇల్లెందు నియోజకవర్గంలో పర్యటించనున్న ఆయన ఆ తరువాత డోర్నకల్ నియోజకవర్గంలో పర్యటించనున్నారు. అందుకు గాను భద్రాద్రికొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ కమిటీ భారీగా ఏర్పాట్లు చేయనున్నారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే ఏఐసీసీ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో పాదయాత్ర జమ్ముకాశ్మీర్ లో ముగిసిన అనంతరం హత్ సే హత్ జోడో అభియాన్ పేరుతో దేశవ్యాప్తంగా పాదయాత్రలను నిర్వహించాలని ఏఐసీసీ ఆదేశించింది. ప్రజల్లోకి వెళ్తూ, ప్రజల సమస్యలపై ద్రుష్టిసారించి, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడమే లక్ష్యంగా, ప్రజలను చైతన్యపరిచి ప్రభుత్వం చేస్తున్న ప్రజావ్యతిరేక కార్యక్రమాలపై ఉద్యమం చేయాలనే ఆలోచనతో దేశవ్యాప్తంగా యాత్ర కార్యక్రమాలకు పిలుపునిచ్చారు. అందులో భాగంగానే భారతదేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ముఖ్యమైన నాయకులు హత్ సే హత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తుండగా, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో కూడా రాష్ట్ర వ్యాప్తంగా హత్ సే హత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. అందుకు గాను పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి 'యాత్ర' పేరుతో పాదయాత్ర చేపట్టారు. ఈనెల 6 నుంచి ములుగు జిల్లాలో పాదయాత్ర చేపట్టిన రేవంత్ రెడ్డి మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో పాదయాత్ర కొనసాగుతుంది. సుమారు 20 రోజుల పాటు మహబూబాద్ నియోజకవర్గంలో పాదయాత్ర కొనసాగే అవకాశం ఉంది.

**నేడు ఇల్లెందు నియోజకవర్గానికి రానున్న రేవంత్ రెడ్డి**

పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ములుగు జిల్లాలో చేపట్టిన పాదయాత్ర మూడు రోజుల అనంతరం శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందు నియోజకవర్గంలోకి అడుగుపెట్టనుంది. డోర్నకల్ నియోజకవర్గంలో పాదయాత్రను పూర్తి చేసుకుని ఇల్లందు నియోజకవర్గంలోకి అడుగుపెట్టనున్నారు. ఇల్లెందు నియోజకవర్గం లచ్యాతండా వద్ద నియోజకవర్గంలోకి పాదయాత్ర రానుంది. దీంతో లచ్యతండాలో బస చేయనున్న రేవంత్ రెడ్డి, తిరిగి ఈనెల 10న కామేపల్లి మండలంలోని లచ్యతండా, బర్లగూడెం,పోన్నెకల్లు గ్రామంలో పాదయాత్ర చేయనున్నారు. అనంతరం బండిపాడు క్రాస్ రోడ్డు వద్ద మధ్యాహ్న భోజన విరామం ప్రకటించనున్నారు. అనంతరం సాయంత్రం తిరిగి ప్రారంభమై గోవిందరాల,పాతలింగాల, కొత్త లింగాల వద్ద ఏర్పాటు చేసిన మీటింగ్ లో రేవంత్ రెడ్డి మాట్లాడనున్నారు. అక్కడే రాజీవ్ నగర్ లో రాత్రి బస చేయనున్నారు. అక్కడ నుంచి మరసటి రోజు ఈనెల 11న ఇల్లెందు నియోజకవర్గంలోని రాజీవ్ నగర్ లో ప్రజా సంఘాలు,పార్టీ నాయకులు,కార్యకర్తలు తో,రైతులతో ముఖాముఖీ కానున్నారు. సాయంత్రం:- రాజీవ్ నగర్, సడ్ బిడ్ బస్తీ, డీఎస్పీ కోటర్స్, గోవింద్ సెంటర్,కొత్త బస్టాండ్, పాత బస్టాండ్, జగదాంబసెంటర్ లో కార్నర్ మీటింగ్ నిర్వహించనున్నారు. అనంతరం జేకె.కాలని, కరెంట్ ఆఫీస్ వరకు పాదయాత్ర చేయనున్నారు. అనంతరం రాత్రి బస చేయనున్నారు. అక్కడ నుంచి భద్రాచలం నియోజకవర్గంలో పర్యటించనున్నారు.

**అడుగడుగున భారీ ఏర్పాట్లు**

పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు, భద్రాచలం ఎమ్మెల్యే పోడెం వీరయ్య ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. రేవంత్ రెడ్డి కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రచారం చేసే కార్యక్రమాలను ఇప్పటికే చేపట్టారు. గ్రామీణ ప్రాంతాల నుంచి జనంను భారీగా తరలించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇక రేవంత్ రెడ్డి పాదయాత్ర చేసే ప్రాంతాల్లో, గ్రామాల్లో భారీగా స్వాగత ఏర్పాట్లు చేశారు. అడుగడుగున ఫ్లెక్సిలు ఏర్పాటు చేస్తున్నారు. తోరణాలు, కటౌట్లు ఏర్పాటు చేస్తున్నారు. అలాగే రేవంత్ రెడ్డి పాదయాత్ర చేసే గ్రామాల్లో ప్రజలను పెద్ద సంఖ్యలో వచ్చే విధంగా ఇల్లెందు నియోజకవర్గ నాయకులు ప్రయత్నాలు చేస్తున్నారు. రేవంత్ రెడ్డి పాదయాత్రకు భారీగా జన సమీకరణ చేసేందుకు ఎవరికి వారు ప్రయత్నాల్లో నిమగ్నమైయ్యా

# కంటి వెలుగుతో పేదలకు లాభం

## -మండల అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్



**కారేపల్లి ఫిబ్రవరి8 (విజయం న్యూస్):**

పేద ప్రజల జీవితాల్లో వెలుగు నింపాలనే లక్ష్యంతోనే రాష్ట్ర ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నదని, కంటి వెలుగుతో పేదలకు లాభమని సింగరేణి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్ అన్నారు. కారేపల్లి మండలంలోని భాగ్యనగర్ తండా గ్రామంలో గత రెండు రోజులుగా కొనసాగుతున్న కంటి వెలుగు శిబిరాన్ని వైరా శాసనసభ్యులు లావుడియా రాములు నాయక్ సూచనల మేరకు బుధవారం ఎంపీడీవో చంద్రశేఖరరావుతో కలసి కంటి వెలుగు శిబిరాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఉమాశంకర్ కంటి పరీక్షలు చేయించుకుంటున్న వారిని ఆప్యాయంగా పలకరించారు. ప్రజల కోసం సీఎం కేసీఆర్ ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నదని. వాటిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దేశంలోని ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా ఇక్కడ పథకాలు కొనసాగుతున్నాయన్నారు. 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ మర్సకట్ల రోశయ్య, మండల మీడియా కోఆర్డినేటర్ భూక్య రాంకిషోర్ నాయక్, నాయకులు కల్తీ అరుణ్ కుమార్, గ్రామ కార్యదర్శి గుగులోత్ సురేష్, ఏఎన్ఎం సుశీల, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# నిధుల వరద ఎటువైపు మళ్ళింది....

**మణుగూరు ఫిబ్రవరి 8 (విజయం న్యూస్)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే రేగా కాంతారావు మున్సిపాలిటీకి నిధులు వరద అని పేపర్ స్టేట్మెంట్స్ 6నెలల క్రితం 50 కోట్లు... మరోసారి మూడు నెలల క్రితం 100 కోట్లు 200 కోట్లు మణుగూరు అభివృద్ధికి నిధులు వరద అని దంక భజయించి స్టేట్మెంట్స్ మీద స్టేట్మెంట్ ఇచ్చారు.. సరే నిధుల వరద వస్తే మంచిదే నియోజకవర్గం బాగుపడుతుంది అంటే... ఎవరు అడ్డుపడతారు చెప్పండి కానీ నిధులు వచ్చిన ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా మణుగూరు అభివృద్ధి మాత్రం శూన్యం ... మణుగూరు ప్రజల నోటినుండి నిధుల వరద మాత్రం మా వైపు రాలేదు...అభివృద్ధి జరగలేదు..అని ముక్త కంఠం తో చెపుతున్నారు.. ముఖ్యంగా చిన్న సమస్యలకు కూడా అధికార యంత్రాంగంన్నీ కదిలిస్తే వారినుంచి నిధులు లేవు ..అనే సమాధానం ముందస్తు గా వినిపిస్తోంది...వీధిలో లైట్స్ పోతే ఆ లైట్ ఎప్పుడు వచ్చి వేస్తారు అని అడిగితే లైట్స్ అందుబాటులో లేవు అనే సమాధానం గత సంవత్సరం కాలం నుండి వినిపిస్తూనే ఉంది..ఆ మాటలు ఇప్పటికి వినిపిస్తూనే ఉంది... ఒక్క వీధిలైటు వేయడానికే బడ్జెట్ లేక ఇంత టైం తిసుకుంటే మణుగూరు అభివృద్ధికి ఏరులై పారిన నిధుల వరద ఎటు వెళ్లి కనుమరుగైనట్టు అని ప్రజలకు ఆ నిధుల వరద ఉపయోగపడలేదని విశ్లేషకుల వాదన... ఇంకా ఎంత కాలం వినిపిస్తుందో వేచి చూడాలి.. కేంద్రం నుండి నియోజకవర్గ అభివృద్ధి కి రావాల్సిన నిధులు వస్తూనే ఉంటే ...మరి ఆ నిధులన్నీ ఎటు మల్లుతున్నట్టు ...? ప్రజాఉపయోగా వసతులైనా సీసీ రోడ్,మంచి నీటి వసతి,వివిధ అభివృద్ధి కార్యక్రమాలు కూడా సింహ భాగం నిధులు వచ్చేది కేంద్రం నుండే... ముఖ్యమంత్రి నుండి స్థానిక %మీరూ% దాకా కేంద్రం నుండి నిధులు రావడం లేదు అని చెప్పి ఎంత కాలం ప్రజలను మబ్బపెడతారు.. ప్రజలు అడిగిన ప్రశ్నలకు దాటవేస్తూ... అధికారంలో ఉన్నాం కదా అని మనం ఏది చెప్తే అది ప్రజలు నమ్ముతారని అనుకుంటే పొరపాటే.. ప్రజలు అన్నీ గమనిస్తూనే ఉన్నారు టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపే సమయం త్వరలోనే వస్తుంది మాటలతో ఎంతో కాలం ప్రజలను మబ్బా పెట్టలేరు.. మీకు ప్రజల మీద చిత్తశుద్ధి ఉంటే మణుగూరు మున్సిపాలిటీ రద్దుకు మద్దతుగా నిలవండి.. మున్సిపాలిటీ పాలన వల్ల ప్రజల జీవన విధానం మరింత లోతుకు దిగజారిపోతుంది అని ఈ సందర్భంగా బిజెపి మణుగూరు టౌన్ పట్టణ ప్రధాన కార్యదర్శి కట్టా నారాయణమూర్తి తెలియజేయడం జరుగుతుంది

# ఇంటర్నల్ మార్కులను పరిశీలించిన బృందం



**ఏన్కూరు, ఫిబ్రవరి 8 (విజయం న్యూస్)**

ఏన్కూర్ లోని గురుకుల బాలుర విద్యాలయం, కస్తూరిబా బాలికల విద్యాలయంలో పాటు ఉన్నత పాఠశాలలో బుధవారం పదవ తరగతికి సంబంధించిన ఇంటర్నల్ మార్కులను పరిశీలన బృందం పరిశీలించింది. స్లీప్ టెస్టులు, లఘు పరీక్ష, రాత అంశాలు, ప్రాక్టికల్, ప్రాజెక్టు వర్క్ తదితర వాటికి సంబంధించిన మార్కులను బృందం పరిశీలించింది. ఈ బృందంలో ఏ. శైల, శ్రీనివాసరెడ్డి, పుల్లయ్య, నాగమణి, శ్రీనివాసరావు, రాములు తో పాటు తదితరులు ఉన్నారు.




# అంగన్వాడీ కేంద్రాలలో సామూహిక శ్రీమంతాలు

. విజయం న్యూస్ సత్తుపల్లి : పట్టణంలోని 18వార్డు, అయ్యగారిపేట3 అంగన్వాడీ కేంద్రాలలో టీచర్ పానేం రాణి, కమల ఆధ్వర్యంలో సూపెర్వైజర్లు రజని, మహాలక్ష్మి పర్యవేక్షణలో బుధవారం సామూహిక శ్రీమంతాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సిడి పి ఓ కొండమ్మ మాట్లాడుతూ సామజిక వేడుకలలో భాగంగా గర్భిణీల కు సామూహిక శ్రీమంతాల కార్యక్రమం నిర్వహించా మన్నారు.గర్భిణీలు, బాలింతలు, 6సంవత్సరాలలోపు పిల్లలు కు అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందించే అన్ని పథకాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ వరలక్ష్మి,సుజాత, పర్వీన్,ఏసుకుమారి ఆయా నాగేంద్ర, దమయంతి తదితరులు పాల్గొన్నారు.....



# దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ "సమత" కు న్యాయం జరిగే వరకూ పోరాడుతాం

ఖమ్మం రూరల్, ఫిబ్రవరి 8 (విజయం న్యూస్)

ఖమ్మం బుధవారం దేవాదాయ, ధర్మాదాయ శాఖ, ఇన్స్పెక్టర్ రెంటాల, సమత పై టిఆర్ఎస్ పార్టీ ఖమ్మం రూరల్ మండలం అధ్యక్షులు, బెల్లం వేణుగోపాల్ పై ఎస్సీ, ఎస్టీ, ఎట్రాసిటీ కేసు పెట్టాలి తక్షణమే అరెస్ట్ చేయాలి అని యూనిటీ ఆఫ్ మాల జిల్లా కమిటీ డిమాండ్ ఖమ్మం రూరల్ మండలం, మారెమ్మ గుడి దేవాలయ కమిటీ కాలం పూర్తి చేసుకున్న తరువాత, నూతన కమిటీ ఏర్పాటు విషయంలో, ఆ గుడికి బాధ్యత వహిస్తున్న ఎండోమెంట్ ఆఫీసర్ సమత, 2నెలల క్రితమే ఎండోమెంట్ ఆఫీస్, గ్రామపంచాయతీ, మండల ఆఫీసులలో నోటీసులు పంపిన విషయం ఆ మండల అధికార పార్టీ ప్రతినిది అయిన బెల్లం వేణుకు చెప్పలేదని, కుల అహంకారం, అధికార పార్టీ అండతో, పాలేరు శాసనసభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి ముఖ్య అనుచరుడు బెల్లం వేణు ఉద్రేకపూరితంగా, ఒక బహుజన దళిత మహిళా అధికారిపై, ఆధిపత్య కులం అహంకారంతో సంస్కారం లేకుండా తిట్టడాన్ని యూనిటీ ఆఫ్ మాల జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది జిల్లాలో లేని కుల పిచ్చి, పెరిగిన ఆధిపత్య కుల పెత్తందారుల సంస్కృతిని యూనిటీఆఫ్ మాల ఖండిస్తుంది ఈ రోజు ఖమ్మం నగరంలో బహుజన ఉద్యోగస్తురాలు, అయిన సమత పై, బెల్లం వేణు అనే అధికార భారత రాష్ట్ర సమితి పార్టీ మండల నాయకుడు, విచక్షణ కోల్పోయి తీవ్రమైన మానసిక వేధింపులకు గురిచేసి ఆత్మహత్య ప్రయత్నం చేయటానికి కారణమయిన వేణు ను అరెస్టు చేసి, చట్ట రీత్యా చర్య తీసుకొని కఠినంగా శిక్షించాలని, మరొకసారి ఇలాంటివి పునారావృతం కాకుండా, దళిత



బహుజనులకు రక్షణ కల్పించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూనిటీ ఆఫ్ మాల జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు, గులగట్టు యల్లయ్య, చిలకబత్తిని కనకయ్య, డా, ఎంఫ్ గోపినాథ్, యూనిటీ ఆఫ్ మాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, కందుల ఉపేందర్, గుమ్మడి కనకరాజు, జిల్లా నాయకులు, జాగటి మధు, నల్లపు రమేష్, వినుకొండ రమేష్, గుమ్మడి నర్సయ్య, తదితరులు ఆసుపత్రికి వెళ్లి సూపరిండెంట్ ని కలిసి, మెరుగైన వైద్య సేవలు అందించాలని విజ్ఞప్తి చేసినారు ఐసీయూలో ఉన్న అధికారి సమత వద్దకు పోయి పేషంట్ కండీషన్ అడిగి తెలుసుకున్నారు

ఈ కుల ఉన్మాదులపై చర్యలు తీసుకొని యెడల, యూనిటీ ఆఫ్ మాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు

# 2వ డివిజన్ లో కంటివెలుగును ప్రారంభించిన కార్పొరేటర్

(రఘునాథపాలెం- విజయంన్యూస్)





తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 2వ డివిజన్లలో స్థానిక కార్పొరేటర్ మలీదు.వెంకటేశ్వర్లు ప్రారంభించారు.. ఈ సందర్బంగా ఆయన మాట్లా డుతూ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కంటి వెలుగులో వైద్యులు ప్రజలకు మంచి వైద్యసేవలను అందించి, మంచి కళ్ళజోళ్ళను అందించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ఉపేందర్,కృష్ణమాచారి,మరియు హాస్పిటల్ డాక్టర్ అనిరుధ్,సిస్టర్స్ సౌజన్య,సత్యవాణి పాల్గొన్నారు..

# ఊళ్లో పెత్తనం..సభల్లో మౌనం

## -సమస్య పరిష్కారం దిశగా నోరు మెదపని ప్రజాప్రతినిధులు.
## -పదవిపై వ్యామోహం.. ప్రజా సమస్యలకు దూరం.
## -రహదారి పనులపై ఆర్ అండ్ బి అధికారి పిట్ట కథ.
## -ప్రజల సౌకర్యం పై అధికారుల దొంగ చూపు?
## -అత్యవసర సమయంలో అనర్థాలు. -పాలనాధికారి పర్యవేక్షణ లోపం?



*'ప్రభుత్వాన్ని నడిపించే పాలకులకు, అధికారులకు జీతభత్యాలు ప్రజలు కట్టే పన్నుల ప్రతిఫలమే. ప్రజల సమస్యలను పారద్రోలడంలో అధికారులు, సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో ప్రజాప్రతినిధులు కృషి చేయాలి. నిత్యం ప్రజల మధ్యలో సంచరించే ప్రజాప్రతినిధులు పరిష్కార మార్గం దిశగా అడుగులు వేయాలి. అధికారులు నిర్లక్ష్య ధోరణి కనపరిస్తే గళమెత్తి ఖండించాలి. మంగళవారం జరిగిన సర్వసభ్య సమావేశంలో ప్రశ్నించడం కాదు కదా ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు ఆసక్తి చూపలేదు. గ్రామాల్లో పెత్తనం చలాయించే ప్రజాప్రతినిధులు.. సభలో మౌనం వహించడంపై ఆయా పార్టీల పెద్దలు, ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు."*



నూగురు వెంకటాపురం/జనవరి 8/విజయం న్యూస్:-

సామాన్యులకు చట్ట సభల్లో ప్రశ్నించేందుకు అవకాశం లేదు. ప్రజా ప్రతినిధిగా ఎన్నికైన వారికి అది ఓ మంచి వేదిక. ఎన్నికకు ముందు ప్రజల సమస్యలను పొలిమేర నుండే తరిమికొడతామని వాగ్దానాలు చేస్తారు. సభల్లో మాత్రం వారి నోరు మూగబోతుంది. అధికారం దక్కినప్పటి నుండి వారి గ్రామాల్లో పెత్తనం చలాయిస్తూ గొప్పలు చెప్పుకుంటారు. మినీ అసెంబ్లీగా పిలవబడే సర్వసభ్య సమావేశాల్లో మాత్రం మౌనం వహిస్తున్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో ఇదే తంతు కొనసాగింది. సభకు హాజరైన ప్రజాప్రతినిధులందరిలో ఒకరు ఇద్దరు తప్ప మిగిలిన వారందరి నోటికి తాళం వేసుకున్నారు. మౌన వ్రతం ఆచరించినట్లుగా గమ్మున కూర్చొని వేడుక తిలకించారు. వారి ప్రదర్శన శూన్యంగా మిగిలింది. ప్రతి గూడెంలో కో కొల్లలుగా సమస్యలు ప్రజలను వెక్కిరిస్తున్నారు. ప్రజాప్రతినిధులందరికీ దృష్టిలోపం ఉన్నట్లుగా వ్యవహరించిన తీరుపై ఆయా పార్టీల నాయకులు, ప్రజలు గుస్సా అవుతున్నారు.

**పదవిపై వ్యామోహం.. ప్రజా సమస్యలకు దూరం :**

ప్రజా ప్రతినిధి అంటే సమాజంలో గౌరవం లభిస్తుంది. అధికారుల చెంత కీర్తించబడతారు. ఎక్కడికి వెళ్లిన వారిని ప్రత్యేకంగా ఆహ్వానిస్తారు. ప్రజా పాలకుడిగా పరిగణించబడతారు. ఆ పాలకుడు చేయవలసిన విధులను మర్చిపోతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఎంతో కాలంలో ప్రజలందరూ ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య రహదారి. జగన్నాథపురం నుండి యాకన్న గూడెం వరకు ఉన్న జాతీయ రహదారి అంతట చిన్న భిన్నం అయింది. మరమ్మత్తులు చేపట్టిన కాంట్రాక్టర్ కొద్దిరోజులుగా పనులను నిలుపుదల చేసి కాలయాపన చేస్తున్నాడు. ఈ విషయంపై ప్రజాప్రతినిధులలో ఒకరు ఇద్దరు మాత్రమే ప్రతిఘటించారు. మండల కేంద్రంలో భారీ వాహనాల కారణంగా ఎదుర్కొంటున్న సమస్యపై కూడా ఇదే తంతు కొనసాగింది. ప్రజా ప్రతినిధులకు పదవిపై ఉన్న వ్యామోహం.. ప్రజల సమస్యలను దూరం చేయడంలో లేదనే విమర్శలు వస్తున్నాయి.

**రహదారి పనులపై ఆర్ అండ్‌బీ అధికారి పిట్ట కథ :**

రహదారి పనులు ఎప్పుడు పూర్తి చేస్తారని సమావేశానికి హాజరైన రహదారులు భవనాల శాఖ అధికారిని ప్రజా ప్రతినిధులు ప్రశ్నించగా వారికి పిట్ట కథ చెప్పారు. ఆ కథ వింటూ ప్రజాప్రతినిధులు ప్రేక్షక పాత్ర వహించడంపై పలువురు అవహేళన చేస్తున్నారు. సహోద్యోగులు సైతం అధికారి సమాధానానికి, ప్రజా ప్రతినిధులు తీరుకు హాస్యం ఘటిస్తున్నారు. ఆ అధికారి సగం లో నిలిపిన పనులు ఇప్పట్లో మొదలు కావన్నారు. కాంట్రాక్టర్ వద్ద పైసలు లేవన్నారు. కాంట్రాక్టర్ కు పైసలు జమయితే తప్ప నిలిచిన పనులు పూర్తికావంటూ కాంట్రాక్టర్ ను వెనుకేసుకొచ్చారు. అంతసేపు బూడిద మయంగా మారిన గ్రామాలకు, మండల ప్రజలకు అవస్థలు తప్పవనే సంకేతాన్ని ఇచ్చారు. అలా మాట్లాడిన అధికారిపై ఒత్తిడి తెచ్చేందుకు ప్రజాప్రతినిధులందరూ ప్రయత్నం చేయకపోవడం పై ప్రజలు అసంతృప్తి కనబరుస్తున్నారు.



**ప్రజల సమస్యలపై అధికారుల దొంగ చూపు? :**

ఇసుక లారీల మూలంగా రహదారి గుంతల మయంగా మారింది. ప్రజలు ప్రయాణించడంలో సౌకర్యాన్ని కోల్పోయారు. నూగురు, జగన్నాథపురం మధ్య రహదారిపై బూడిద కలిపిన కంకరను పోసి వదిలేశారు. దీనితో ప్రజలు, ప్రయాణికుల అవస్థలు రెట్టింపు అయ్యాయి. జరుగుతున్న విషయాన్ని పలు పత్రికలు ప్రచురించి అధికారులు దృష్టికి తీసుకు వెళ్లాయి. కానీ పనులను పూర్తి చేయడంలో అధికారులు దొంగ చూపు చూస్తున్నారనే ఆరోపణలు బలంగా వస్తున్నాయి. అత్యవసర పరిస్థితి సంభవిస్తే ప్రాణాలు రక్షించుకోవడం దేవుడెరుగు కానీ ప్రాణాలు కోల్పోవడం వంటి అనర్థాలు జరగడం ఖాయం అన్నట్లుగా పరిస్థితులు రూపు దాల్చుకున్నాయి. అయినప్పటికీ అధికారులలో మార్పు శూన్యంగానే కనిపిస్తుంది.

**పాలనాధికారి పర్యవేక్షణ లోపం? :**

చాలాకాలంగా జిల్లా పాలనాధికారి పర్యవేక్షణ కనుమరుగయింది. మారుమూల ప్రాంతం కావడంతో కాంట్రాక్టర్ ఆడింది ఆట.. పాడింది పాటగా కొనసాగుతుంది. అందుకు కొందరు అధికారులు అండగా నిలుస్తున్నారనే ఆరోపణలు లేకపోలేదు. పాలనాధికారి తనిఖీలు నిర్వహించడనే ధీమాతో పనులు జాప్యం చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ చొరవ చూపిస్తేనే రహదారి పనులు పూర్తికావని ఈ ప్రాంత వాసులు అంటున్నారు.

# పల్లె పల్లెకు కాంగ్రెస్, గడపగడపకు రాయల





(నేలకొండపల్లి/కూసుమంచి-విజయంన్యూస్)

పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం రామచంద్రపురం గ్రామంలో హాథ్ సే హాథ్ జోడో పాదయాత్ర నిర్వహిస్తు, ఇంటి ఇంటకి వెళ్తు రాహుల్ గాంధీ సందేశాన్ని టిపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో యస్.సి జిల్లా అధ్యక్షులు బోడ్డు బోందయ్య, పాలేరు నియోజకవర్గ సేవాదళ్ కన్వీనర్ బచ్చలికూరి నాగరాజు, ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజని, కట్టెకోల నాగేశ్వరరావు, యంపిటీసి కట్టకోల సుధాకర్, పిన్నబోయిన సుబ్బారావు,పిన్నబోయిన వెంకటేశ్వర్లు,కుక్కల హనుమంతరావు,మండల యస్.సి అధ్యక్షులు జెల్లీపల్లి నాగేశ్వరరావు,యస్.సి సెల్ జిల్లా కన్వీనర్ జంగం లక్ష్మీనారాయణ,ఐఎన్ టీయుసీ అధ్యక్షులు గోపి ఉపేందర్,కట్టెకోల నాగార్జున,గుడిబోయిన వెంకటేశ్వర్లు,కుక్కల ఆదాం,ధనవత్ సైదులు,పోట్టపింజర రవి,ఉప సర్పంచ్ మేళ్ళచెర్వు నాగేశ్వరరావు, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఖజమీయా,నేలకొండపల్లి మండలం యువజన కాంగ్రెస్ నాయకులు యడవల్లి నాగరాజు, యాతాకుల శ్రీనాథ్, కుక్కల నరేష్,లంజపల్లి వీరబాబు,ధనవత్ సంతోష్, హరి, భూక్యా బాలాజీ,పెద్దపాక ముత్తయ్య, బాలక్రిష్ణ, వినోద్, పిన్నబోయిన హరిక్రిష్ణ, తోట ధనుస్సు,తదితరులు పాల్గొన్నారు.



# గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలి

క్రికెట్ పోటీలు ప్రారంభించిన రాయల నాగేశ్వరరావు



(నేలకొండపల్లి/కూసుమంచి-విజయంన్యూస్)

పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం బోదులబండ గ్రామంలో శివరాత్రి పండుగను పురస్కరించుకుని రాయల యువసేన అధ్వర్యంలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్ర క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు అనంతరం క్రికెట్ ఆడుతూ యూత్ ను ఉత్సాహపరిచారు, క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు..ఈ కార్యక్రమంలో యస్.సి జిల్లా అధ్యక్షులు బోడ్డు బోందయ్య, పాలేరు నియోజకవర్గ సేవాదళ్ కన్వీనర్ బచ్చలికూరి నాగరాజు, ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజని, కట్టెకోల నాగేశ్వరరావు, యంపిటీసి కట్టకోల సుధాకర్, పిన్నబోయిన సుబ్బారావు,పిన్నబోయిన వెంకటేశ్వర్లు,కుక్కల హనుమంతరావు,మండల యస్.సి అధ్యక్షులు జెల్లీపల్లి నాగేశ్వరరావు,యస్.సి సెల్ జిల్లా కన్వీనర్ జంగం లక్ష్మీనారాయణ,ఐఎన్టీయుసీ అధ్యక్షులు గోపి ఉపేందర్, కట్టెకోల నాగార్జున, గుడిబోయిన వెంకటేశ్వర్లు, కుక్కల ఆదాం, ధనవత్ సైదులు, పోట్టపింజర రవి, ఉప సర్పంచ్ మేళ్ళచెర్వు నాగేశ్వరరావు, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఖజమీయా, నేలకొండపల్లి మండలం యువజన కాంగ్రెస్ నాయకులు యడవల్లి నాగరాజు, యాతాకుల శ్రీనాథ్, కుక్కల నరేష్,లంజపల్లి వీరబాబు,ధనవత్ సంతోష్,హరి,భూక్యా బాలాజీ,పెద్దపాక ముత్తయ్య, బాలక్రిష్ణ,వినోద్,పిన్నబోయిన హరిక్రిష్ణ,తోట ధనుస్సు,తదితరులు పాల్గొన్నారు.



## పెండింగ్ ఉన్న జీతాలు వెంటనే చెల్లించాలి..

మణుగూరు ఫిబ్రవరి 8( విజయం న్యూస్)

మణుగూరు మున్సిపాలిటీలో పెండింగ్ లో ఉన్న జీతాలు వెంటనే చెల్లించాలని, జీవో నెంబర్ 60 ప్రకారం అమలు చేయాలనిఅని ప్రముఖ సామాజిక కార్యకర్త కర్నె రవి కార్మికుల ధర్నా రెండో రోజు కు మద్దతు పలికారు. మణుగూరు మున్సిపాలిటీ పరిధిలో కొత్తగా వాహనాల కొనుగోలు చేసిన, కొత్తగా సిమెంట్ బల్లాలు కోనుగోలు చేసిన, సిసి కెమెరాలు కోనుగోలు చేసిన, సెల్ ఫోన్లు కోనుగోలు చేసిన,తడి చెత్తా పోడి చెత్తా డబ్బులు కోనుగోలు చేసిన, గ్రావెల్ తోలకలలో కొత్త ఇంటి నెంబర్ ఇవ్వడం లో అయినా ఇంటి పేరు మార్పిడి లో అయినా ఇలా చెప్పుకుంటూ పోతే వ్రాస్తే రామాయణం చెప్పు కుంటా పోతే మహాభారతం అవుతుంది మణుగూరు మున్సిపాలిటీ అధికారులు అవినీతి మయం అని అన్నారు.

మణుగూరు మున్సిపాలిటీ కార్యాలయంలో అవినీతి అక్రమాల చేసి సస్పెండ్ అయిన అధికారులను తిరిగి మణుగూరు మున్సిపాలిటీ కి బదిలీ పైన వస్తున్నారు అంటే మణుగూరు మండలం లో ఉన్న మేధావులు, రాజకీయ నాయకులు, పత్రిక విలేఖర్లు, ఆలోచన చేయండి పాల్వంచ కొత్తగూడెం ఇల్లందు మున్సిపాలిటీలో పెరిగినా జీతాలు ఇవ్వగా మణుగూరు మున్సిపాలిటీలో ఎందుకు ఇవ్వడం లేదని ఆయన ప్రశ్నించారు... మున్సిపాలిటీ పరిధిలో గత మూడు నెలలుగా జీతాలు లేక కాంట్రాక్ట్ కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెరిగిన జీతాలు కూడా చెల్లించాలని, లేనియెడల లేబర్ కోర్టులో కాంటాక్ట్ కార్మికుల తరఫున కేసు వేస్తానని ప్రముఖ సామాజిక కార్యకర్త, లాయర్ కర్న రవి ఈ సందర్భంగా తెలిపారు..



# దళితులపై ఆధిపత్య కులాల దాడులు నశించాలి.

ఎస్సీ , ఎస్టీ , బిసి మైనార్టీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిరసన.



(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

ఖమ్మం నగరంలో బుధవారం జడ్పీ సెంటర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో దళితులపై ఆధిపత్య కులాల దాడులు నశించాలి అని నిరసన తెలియజేశారు . అనంతరం ఐక్యవేదిక చైర్మన్, కన్వీనర్లు మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో టిఆర్ఎస్ పార్టీ అధికారంలో వచ్చిన తర్వాత ఆధిపత్య కులాలు చేస్తున్నటువంటి దాడులు దాడిని నిత్య కృత్యమైనవి మొన్న న్యాయవాద దంపతులపై జరిగిన దాడి మరువకముందే నిన్న సమత అనే ప్రభుత్వ ఉద్యోగిని మానసిక వేధింపులకు గురిచేసి ఆత్మహత్య ప్రయత్నానికి పూరి కొలిపిన వైనం వెలుగులోకి వచ్చిందని . నేడు రేపు ఏమి జరుగునో ఏమేమి జరుగునో అని అన్నారు. అణగారిన వర్గాలు ఆందోళనలో జీవితాన్ని వెల్లదీస్తున్నారు . ఈ దాడులపై ఇకనైనా జిల్లా పరిపాలన యంత్రాంగం దృష్టిసారించి నిందితులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిట్ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని కోరారు. మరొక సంఘటన భవిష్యత్తులో జరగకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక చైర్మన్ డాక్టర్ కె వి కృష్ణారావు, కన్వీనర్ గుంతెటి వీరభద్రం, నాయకులు అబ్దుల్ రహమాన్ , పద్మాచారి, బద్రునాయక్, పెరుగు వెంకటరమణ, ఆర్పిఎఫ్ పార్టీ ఉమ్మడి జిల్లా ఇన్చార్జ్ నకరికంటే సంజీవరావు, మాల మహానాడు నాయకులు కట్టే సుధాకర్ , దాసరి శ్రీనివాస్ , ఆందోని , ముప్ప మంగయ్య, తోగర రమేష్ , జంగిపల్లి రవి , ఉపేంద్ర నాయక్, రమ్య, రావుల వెంకట్, అఖిల్, రావుల వెంకటేశ్వర్లు, షేక్ మస్తాన్, దొడ్డ శ్రీనివాస్ రెడ్డి, ప్రణయ్, వీరన్న నాయక్, మెట్ట వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు .

## ఖమ్మం ఎండోమెంట్ అధికారులపై బీ.ఆర్.ఎస్ నేతల పెత్తనం ఏంటీ..?

బెల్లం వేణుపై ఎస్సీ,ఎస్టీ కేసు నమోదు చేయాలి

విలేకర్ల సమావేశంలో మండిపడిన దేవదాయశాఖ ఉద్యోగులు



(ఖమ్మం-విజయంన్యూస్)

ఎండోమెంట్ అధికారులపై బీ.ఆర్.ఎస్ నేతల పెత్తనం పై అర్చకులు ఫైర్ అయ్యారు.బుధవారం ఖమ్మం డివిజనల్ ఇన్స్పెక్టర్ సమత ఆత్మహత్యాయత్నం ఘటనపై ఖమ్మం అర్చకులు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ దేవాదాయ ధర్మాదాయ శాఖ అభివృద్ధికి ఆలయాల అర్చకులు ఉద్యోగులు ఎంతగానో కృషి చేస్తున్నరూ...కొందరు వ్యక్తులు డివిజన్ స్థాయి వ్యక్తిని అందులోను ఆడబిడ్డను అసభ్య పదజాలంతో దూషించిన వ్యక్తిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.నేడు ఆ వ్యక్తులు అటువంటి వ్యాఖ్యలు చేయలేదని అంటున్నారు అది నిజమే అయితే డివిజనల్ ఇన్స్పెక్టర్ ఆత్మహత్యాయత్నం చేసుకోవాల్సిన అవసరం ఏంటని ప్రశ్నించారు.అర్చకులు దేవాదాయ శాఖ ఉద్యోగుల పట్ల కొందరు ప్రవర్తిస్తున్న తీరును మార్చుకోకపోతే మహాశివరాత్రి విధులను అర్చకులు ఉద్యోగులు కలిసి బహిష్కరిస్తామని హెచ్చరించారు.రెండు మూడు రోజుల్లో ఆ వ్యక్తిని అరెస్టు చేయకపోతే శివరాత్రి ఉత్సవాన్ని బహిష్కరించి రోడ్డు పైకి వచ్చి ఆందోళన నిర్వహిస్తామని తెలిపారు.ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం బీఆర్ఎస్ రూరల్ మండల అధ్యక్షుడు బెల్లం వేణు పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కింద కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

# సింగరేణి బొగ్గు బ్లాకులను ఎవరికీ కేటాయించలేదంటా!

**-రాష్ట్ర ప్రభుత్వాన్ని సంప్రదించడం తప్పనిసరి కాదంటా!**

**-బీఆర్ఎస్ లోక్ సభా నాయకులు నామ నాగేశ్వరరావు లిఖిత పూర్వక ప్రశ్నకు కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి సమాధానం**



**ఖమ్మం, ఫిబ్రవరి 8(విజయంన్యూస్):**

ఒక వైపు సింగరేణి బొగ్గు గనులను ప్రైవేటీకరిస్తూనే మరో వైపు అబ్బే అటువంటిదేమి లేదని తాను అడిగిన లిఖిత పూర్వక ప్రశ్నకు కేంద్రం సమాధానం ఇచ్చిందని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు తెలిపారు. దేశ వ్యాప్తంగా బొగ్గు బ్లాకులను ప్రైవేట్ కంపెనీలు కేటాయించడం వాస్తవం కాదా ? ఇప్పటి వరకు సింగరేణి కంపెనీకి చెందిన ఎన్ని బొగ్గు బ్లాకులను ప్రైవేట్ కంపెనీలకు కేటాయించారు ? సింగరేణి బొగ్గు బ్లాకులను ప్రైవేట్ కంపెనీలకు కేటాయించే ముందు తెలంగాణ ప్రభుత్వాన్ని సంప్రదించారా? అని నామ కేంద్రాన్ని లోక్ సభలో లిఖిత పూర్వకంగా ప్రశ్నించారు. దీనిపై కేంద్ర బొగ్గు, గనులు, పార్లమెంటరీ వ్యవహారాల శాఖా మంత్రి ప్రహ్లాద్ జోషి సమాధానం ఇస్తూ సింగరేణి బొగ్గు బ్లాకులను ప్రైవేట్ కంపెనీలకు కేటాయించలేదని తెలిపారు. బొగ్గు గనుల చట్టం ( ప్రత్యేక నిబంధనలు ) - 2015లో నిబంధనల ప్రకారం ప్రజా ప్రయోజనాల దృష్ట్యా బొగ్గు గనులు కేటాయింపుదారుని ఎంపిక చేసుకునే అధికారం కేంద్ర ప్రభుత్వానికి మాత్రమే ఉందని పేర్కొన్నారు. ఆ హక్కు రాష్ట్ర ప్రభుత్వాలకు లేదన్నారు. మైన్స్, మినరల్ చట్టంలోని నిబంధనల ప్రకారం బొగ్గు బ్లాకుల కేటాయింపునకు ముందు రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదించడం తప్పనిసరి కాదని చెప్పడం గమనార్హం. ఒక వైపు తెలంగాణ రాష్ట్రంతో ముందస్తుగా ఎటువంటి సంప్రదింపులు జరపకుండానే సింగరేణి బొగ్గు బ్లాకుల ప్రైవేటీకరణకు చర్యలు తీసుకున్న కేంద్ర ప్రభుత్వం ఇప్పుడిలా మాట్లాడడం. ఆశ్చర్యంగా ఉందని నామ పేర్కొన్నారు. రామగుండం సభలో ప్రధాని సింగరేణి బొగ్గు గనులను ప్రైవేటీకరించడం లేదని చెప్పి, ఆ తర్వాత సింగరేణి బొగ్గు బ్లాకులను ప్రైవేటీకరణకు పూనుకోవడంతో యావత్ తెలంగాణ సమాజమంతా నిరసనతో ఎదురు తిరిగిన సంగతి తెలిసిందేనని నామ గుర్తు చేశారు. సింగరేణిపై తెలంగాణ ప్రభుత్వానికి సంపూర్ణ హక్కులు ఉన్నాయని నామ స్పష్టం చేశారు. లక్షలాది మంది సింగరేణిపై ఆధారపడి జీవిస్తున్నారని, అటువంటి సంస్థను దొడ్డి దారిన ప్రైవేటీకరిస్తే మొత్తం తెలంగాణ సమాజం చూస్తూ ఊరుకోదని నామ స్పష్టం చేశారు. సింగరేణి జోలికి వస్తే సహించేది లేదని నామ పేర్కొన్నారు. ఈ విషయంలో ఎటువంటి త్యాగాలకైనా సిద్ధంగా ఉన్నామని నామ తెలిపారు.కాగా కేంద్రం విడుదల చేసిన బొగ్గు బ్లాకుల ప్రైవేటీకరణ లిస్టులో తెలంగాణాకు చెందిన సింగరేణి బొగ్గు బ్లాకుల పేర్లు లేకపోవడం గమనార్హం.

# ప్రధాని ప్రసంగాన్ని అడ్డుకున్న ఎంపీ నామ

## గాంధీ విగ్రహం వద్ద ప్లకార్డులతో నిరసన

ఖమ్మం, ఫిబ్రవరి 8(విజయంన్యూస్):

అదానీ అంశాన్ని తేల్చాల్సిందేనంటూ లోక్ సభలో ప్రధాని మోదీ ప్రసంగాన్ని బీఆర్ఎస్ నాయకులు నామ నాగేశ్వరరావు పార్టీ ఎంపీలతో కలసి అడ్డుకోవడంతో లోక్ సభ దద్దరిల్లింది. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై మాట్లాడేందుకు ప్రధాని మోదీ సిద్ధపడగా, ఉన్న పలంగా ఎంపీ నామ అదానీ అంశాన్ని ప్రధాని సమక్షంలోనే గట్టిగా లేవనెత్తారు. కీలకమైన అదానీ హిండెన్ బర్గ్ అంశం పై సంయుక్త పార్లమెంటరీ కమిటీని నియమించాలని, సభలో చర్చించాలని నామ బిగ్గరంగా అరుస్తూ ప్రధానిని డిమాండ్ చేసి, పట్టుబట్టారు. కాగా నామ మాట్లాడుతున్న సమయంలో ప్రధాని మోదీ సీటులోనే కూర్చుండిపోయారు. దీంతో స్పీకర్ నుంచి సరైన సమాధానం రాకపోవడంతో నామ పార్టీ ఎంపీలతో కలసి సభ నుంచి వాకౌట్ చేసి, బయటకు వెళ్ళిపోయారు. ఊహించిన పరిణామంతో స్పీకర్ వెంటనే బీఆర్ఎస్ ఎంపీలను అడ్డుకోవడం గమనార్హం. కాగా అదానీ వ్యవహారంపై బుధవారం పార్లమెంట్ ఉభయ సభలు అట్టుడికాయి. ఈ అంశంపై బీఆర్ఎస్ ఎంపీలు పెద్ద ఎత్తున చర్చకు పట్టుబట్టడడంతో పాటు సంయుక్త పార్లమెంటరీ కమిటీని నియమించాలనే డిమాండ్ తో పార్లమెంట్ ఉభయ సభలు దద్దరిల్లాయి. బీఆర్ఎస్ ఎంపీలు ఈ అంశాన్ని తీవ్రంగా లేవనెత్తారు. తొలుత ఉభయ సభల్లో బీఆర్ఎస్ వాయిదా తీర్మానాల కోసం నోటీసులు అందజేశారు. వాటిపై చర్చకు కేంద్రం నిరాకరించడంతో ఉభయ సభల్లో బీఆర్ఎస్ ఎంపీలు విపక్షాలతో కలిసి, ఆందోళన చేశాయి. అదానీ అంశంపై మోదీ సర్కార్ నోరు మెదపకపోవడంతో బీఆర్ఎస్ ఎంపీలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ కేంద్రం వైఖరికి నిరసనగా నిరసన వ్యక్తం చేసి, ఉభయ సభలను వాకౌట్ చేసి, బయటకు వచ్చారు. అనంతరం పార్లమెంట్ ఆవరణలోని మహాత్మాగాంధీ విగ్రహం ఎదుట ప్లకార్డులతో ఆందోళన నిర్వహించి, నిరసన వ్యక్తం చేశారు. ఐదు రోజులుగా అదానీ - హిండెన్ బర్గ్ నివేదిక అంశంపై చర్చ కోరుతూ ఉభయ సభల్లో బీఆర్ఎస్ వాయిదా తీర్మానాలు అందజేస్తూ చర్చకు పట్టుబడుతున్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా బీఆర్ఎస్ లోక్ సభ నాయకులు నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ అదానీ హిండెన్ బర్గ్ వ్యవహారంపై సత్వరమే సంయుక్త పార్లమెంటరీ కమిటీని నియమించి, విచారించాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో కేంద్రం ఉద్దేశపూర్వకంగానే కాలయాపన చేస్తూ , వెనుకడుగు వేస్తుందన్నారు. కేంద్రం తీరుకు నిరసనగానే ఉభయ సభలను వాకౌట్ చేశామన్నారు. అదానీ అంశంపై చర్చ జరిపేంత వరకు ఆందోళన విరమించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. తాము ప్రజా ప్రతినిధులమని, ప్రజలకు నష్టం జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని, అందుకే అదానీ అంశంపై చర్చకు పట్టుబడుతున్నామని నామ నాగేశ్వరరావు స్పష్టం చేశారు.



# కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన సీపీ

## కంటి పరీక్షలు చేసుకున్న పోలీస్ కమీషనర్ విష్ణు.ఎస్.వారియర్



**ఖమ్మం, ఫిబ్రవరి 8(విజయంన్యూస్):**

కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం పోలీస్ కళ్యాణ మండపంలో కంటి వెలుగు రెండవ విడత కార్యక్రమంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోలీస్ శాఖలో పనిచేసే అధికారులు, సిబ్బంది ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం ద్వారా కుటుంబ సభ్యులతో కలిసి కంటి పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. పరీక్ష అనంతరం అవసరమైనచో రీడింగ్ కళ్ళద్దాలు వెంటనే అందజేస్తారని, ప్రిస్క్రిప్షన్ కళ్ళద్దాలు అవసరమైనచో ఆర్డర్ చేసి, వారి వారి ఇళ్లకు అందేలా చర్యలు తీసుకుంటారని అన్నారు ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ, ఏఆర్ పోలీస్, జిల్లా కేంద్రంలో పనిచేస్తున్న పోలీస్, హెూంగార్డు ల కొరకు ప్రత్యేకంగా శిబిరాన్ని ఏర్పాటు చేశారన్నారు. పరీక్షలు ఉదయం 9:00 గంటల నుండి సాయంత్రం 4:00 వరకు చేపడతారని ఆయన తెలిపారు. ప్రతిఒక్కరూ పరీక్షలు చేయించుకోవాలని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. బి. మాలతి, అడిషనల్ డీసీపీ(ఏఆర్) కుమారస్వామి, ఎస్బి ఏసీపీ ప్రసన్న కుమార్, ఆర్ఐలు శ్రీనివాస్, సాంబశివరావు, సిఐలు సత్యనారాయణ రెడ్డి, చిట్టిబాబు, యూనిట్ హాస్పిటల్ డాక్టర్ జితేందర్, వైద్య సిబ్బంది తదితరులుపాల్గొన్నారు.



# పొంగులేటి దయవల్లనే రాములు నాయక్ గెలిచారు

**-వైరాలో పొంగులేటి మార్క్ ఏంటో చూపిస్తాం**

**-విలేకర్ల సమావేశంలో రాష్ట్ర మార్క్ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్**

(వైరా/ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

వైరా ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనుచరుల ఓట్లతో గెలిచి పొంగులేటి అనుచరులను విమర్శించడం తగదని రాష్ట్ర మార్క్ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ విమర్శించారు. ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రంలో మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వర్గీయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర మార్క్ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ వైరా మున్సిపల్ చైర్మన్ జైపాల్ లేళ్ల వెంకటరెడ్డి పాల్గొన్నారు సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 15వ తేదీన వైరాలో పొంగులేటి వర్గీయుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మాజీ ఎంపీ పొంగులేటి మార్కు ఏంటో చూపిస్తామని అన్నారు. పొంగులేటి దయ వల్లనే వైరా నియోజకవర్గంలో రెండుసార్లు ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యారని ఆరోపించారు. పొంగులేటి అనుచరుల వల్ల ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ గెలిచారని, మా అనుచర్ల ఓట్లతో గెలిచి మాపై విమర్శలు చేయడం తగదన్నారు. ఇండిపెండెంట్ గా గెలిచిన రాముల నాయక్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మమ్మల్ని బహిష్కరించే హక్కు ఆయనకు లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జయపాల్ సొసైటీ అధ్యక్షులు వెంకటరెడ్డి పొంగిలేటి అభిమానులు అనుచరులు పాల్గొన్నారు.

